- మిగతా 2 లో..

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఎంపీ సానా సతీష్ బాబు కీలక భేటీ..



- మిగతా 2 లో..

నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,2 ఏప్రిల్ 2025




# పి.గన్నవరం కందాయపాలెం, మానేపల్లి శివాయలంకల్లో అరాచకం

నియోజకవర్గంలో మట్టి మాఫియా చెలరేగుతోంది.వారు విదిల్చే కాసులకు ప్రభుత్వ అధికారులు కక్కుర్తి పడుతున్నారు. వైనతేయ నదీగర్భంలో అక్రమంగా బరితెగించి మట్టి దొంగలు నదీ వనరులు దోచేస్తున్నా అడ్డుకొనేవారే కనిపించడం లేదు. పి.గన్నవరం మండలంలోని మాజీ ఎంపిపి కొడుకు మలికిపురం , ఆత్రేయపురం మండలాల్లోని వైసీపీ నాయకులు ముఠాగా జతకట్టి చెలరేగిపోతూ... వైనతేయ నదీగర్భంలో నదీవనరుల ను తవ్వుకుపోతున్నారు. భారీ యంత్రాలతో చీల్చి తువ్వమట్టి, ఇసుక కొల్లగొట్టి దొరికినంత దోచుకుంటూ రూ కోట్లు వెనకేసుకుంటున్నారు. పెదకందాయపాలెం లంకలో ప్రభుత్వ పనుల కోసం 1.25 ఎకరాల అనుమతుల పేరుతో పెద్దయెత్తున అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. పెద్దకందాయ పాలెం లంక నుంచి నదీగర్భం మీదుగా సుమారుగా 4 కిలో మీటర్ల మేర పెద్ద పెద్ద టిప్పర్ల రాకపోకలకు బాటలు వేశారు. ప్రభుత్వ పనులకు తువ్వమట్టి, ఇసుక తరలించకుండా అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు అమ్మకాలు చేస్తూ రోజూ లక్షల్లో దోపిడీకి తెరలేపారు. లంకలో బాటలకు ఇరువైపులా ఉన్న తువ్వమట్టిని వందల టిప్పర్లలో అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, విజిలెన్స్ అధికారులు మామూళ్ళ మత్తులో కాసులు లెక్కబెట్టుకొంటు న్నారన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. నదీగర్భంలో అక్విడక్ట్‌కి 500 మీటర్ల సి ఆర్ జెడ్ పరిధి లో పెద్దయెత్తున తువ్వమట్టి, ఇసుక దొంగలిస్తూ రూ.కోట్లకు పడగలెత్తుతున్న మాఫియాపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**








**మాజీ ఎంపిపి కొడుకు..కొందరు వైసీపీ నాయకులు ముఠాగా బరితెగింపు**

- వైనతేయ గోదావరి నది మధ్యలో రోడ్డుగా బాటల నిర్మాణం
- గోదావరి నదిలో వనరుల దోపిడీలో దొంగల మాఫియా...!
- అక్విడక్ట్‌కు 500 మీటర్లలోనే తువ్వమట్టి -ఇసుక తవ్వి అక్రమ తరలింపు
- సిఆర్‌జెడ్ పరిధిలో నది గర్భంలో యధేచ్ఛగా అక్రమాలు
- భారీగా ప్రొక్లెయిన్లతో పెద్దయెత్తున ఇసుక, తువ్వమట్టి తవ్వకాలు
- అనుమతులు ఒకచోట -తవ్విది మరోచోట... తరలించే ఇసుక రూ.కోట్లలో... తెరమీద మాజీ ఎంపిపి కొడుకు మణికంఠ తెరవెనుక వైసీపీ నాయకుల ముఠా
- లక్షల మామూళ్ళతో అధికారులు ఆఫీసుకే పరిమితం
- పర్యావరణానికి తూట్లు పెడుతున్నా డబ్బుయావలో రెవెన్యూ యంత్రాంగం
- మైనింగ్ అధికారులపై విజిలెన్స్ విచారణ?

- మిగతా 2 లో..



## ఏడాదిలో లక్షా 75 వేల మంది
# మహిళా పారిశ్రామికవేత్తలు లక్ష్యం

-మహిళల ఉపాధికి, నిరుద్యోగ నిర్మూలనకు కృషి
-దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వినికిడి పరికరాలు అందజేత
-మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మంత్రి సుభాష్

**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** మహిళా పారిశ్రామిక వేత్తలే లక్ష్యంగా రాష్ట్రంలో ఏటా లక్ష 75 వేల మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించడమే, కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచితకుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కాకినాడ జిల్లా కాజులూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, వినికిడి యంత్రాల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ,



- తరువాయి 2లో..

# ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శిశువు అపహరణ

- గంటలు వ్యవధిలోనే పట్టుకున్న పోలీసులు
- ఏజెన్సీలో కలకలం రేపిన శిశువు కిడ్నాప్ ఘటన





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఒక మహిళ ఐదు రోజులు శిశువును ఎత్తుకెళ్లిన సంఘటన సంచలనం సృష్టించింది. రంప చోడవరం ప్రభుత్వ ఏరియాఆసుపత్రిలో మంగళ వారం మధ్యాహ్నం ఈసంఘటన జరిగింది. అయితే ఏజెన్సీ ప్రాంతంలో పోలీసు అధికారులు, సిబ్బంది చొరవ, సామాజిక మాధ్యమాల్లో విస్తృతప్రచారంవల్ల శిశువు అపహరణ ఘటన సుఖాంతం కావడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు.వై.రామవరం మండలం గుర్తేడు గ్రామానికి చెందిన గిరిజనులు సొదల వీరపురెడ్డి భార్య నిండు గర్భిణీ కావడంతో శుక్రవారం రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. వీరపురెడ్డి భార్య ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మనిచ్చింది.కాగా మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రిలోకి ప్రవేశించిన ఒక గుర్తుతెలియని మహిళ నర్సుగా నటించి, శిశువుకు వైద్యం చేయాలనే నెపంతో తల్లి దగ్గర నుండి తీసుకువెళ్ళి ఆసుపత్రిలో సిబ్బంది

- తరువాయి 2లో..

# పి.గన్నవరం కందాయపాలెం,మానేపల్లి శివాయలంకల్లో అరాచకం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో:** గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో వనరుల దోపిడీ జరుగుతుంటే పట్టించుకోవాల్సిన యంత్రాంగం కుర్చీలకే పరిమితమవుతోంది. ఇక్కడ నాణ్యమైన మంచి ఇసుకతో పాటు తువ్వమట్టి నదీగర్భంలో కొల్లగొడుతుంటే చోద్యం చూస్తోంది అధికార యంత్రాంగం. లంక రైతు ముసుగులో సర్వే నెం.358లో ఎకరం 1.25 సెంట్ల భూమిలో తవ్వకానికి అనుమతులు పొందినట్లుగా చెబుతున్నా సదరు రైతు ఎవరు, అతని భూమి ఎక్కడ వుంది, ఎంత లోతులో తువ్వమట్టి, ఇసుక తవ్వి తీయాలి అన్నది ఎవరూ చెప్పడం లేదు. కనీసం తవ్వకానికి ఇచ్చిన అనుమతుల పత్రాలు చూపించడం లేదు. అనుమతుల పేరుతో అక్రమంగా నదీ పాయల్లో అడ్డుకట్టలు వేస్తూ దారులు ఏర్పాటు చేస్తున్నారు. పి.గన్నవరం మండలంలోని పెదకందాయపాలెం, మానేపల్లి శివాయలంక, ఊరుమూడులంకల్లో ఈ దోపిడీ కొందరు మలికిపురం, రావులపాలెం , ఆత్రేయపురం వైసీపీ నాయకులు మండలంలోని మాజీ ఎంపిపి కొడుకును ముందు తెరపైకి పెట్టి తెరవెనుక వీరు సొమ్ములు వెదజల్లుతూ ,పెద్దపెద్ద యంత్రాలతో దోపిడీకి ప్రణాళిక వేసి అధికార యంత్రాంగానికి లక్షల్లో మామూళ్ళు ముట్టజెపుతూ అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తూ రూ.కోట్ల అక్రమార్జనకు భారీ ప్రణాళికతో బరితెగించారు.

**సిఆర్‌జెడ్‌లో నాణ్యమైన ఇసుక, తువ్వమట్టి :** వై.వి.పాలెం సమీపంలో వశిష్ట గోదావరి ఎడమ ఏటిగట్టు దిగువన లంక భూముల్లో సిఆర్‌జెడ్ పరిధిలో నాణ్యమైన తువ్వమట్టి, ఇసుక లభ్యత వుంది. ఇక్కడ ప్రభుత్వ, ప్రైవేటు భట్టా భూములు ఉన్నాయి. ఏటిగట్టు దిగువ నదీపాయ వుంది. రైతుల ప్రయోజనం కోసమని చెప్పి ఇక్కడ రెండు వరుసల బాటలు ఏర్పాటు చేసి నదీపాయకు అడ్డుకట్ట వేసారు. దీని పైనుంచి నదీవనరులను అక్రమంగా వందల సంఖ్యలో టిప్పర్లతో పెద్ద పెద్ద ప్రొక్లయిన్లను నాలుగు ఏర్పాటు చేసి నదీగర్భంలో చీల్చి ఇసుక, తువ్వమట్టిని దొంగలు తరలించుకుపోతున్నారు. కూటమి నాయకుడు ముందుండగా వెనుక వైసీపీ నాయకులు పెద్దయెత్తున తవ్వకొని రూ.కోట్లు కొల్లగొడుతున్నారు.

**అనుమతులకు తవ్వకానికి సంబంధం లేదు..** వై.వి.పాలెం ఏటిగట్టు దిగువన లంక భూముల్లో అక్రమంగా జరుగుతున్న తవ్వకాలకు మైనింగ్ అధికారుల అనుమతులకు ఎటువంటి సంబంధం లేదని చెబుతున్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారులకు తెలిసే ఈ బురిడీ తతంగం నడుస్తున్నట్లు అంటున్నారు. పేరుకి గోరంత అనుమతి ఉన్నట్లు చెబుతూ, ఇటువంటి కాగితాలు చూపించకుండా, పెద్దయెత్తున నదీపరివాహక ప్రాంతాల్లో అడ్డుకట్టలు వేసి బాటలు ఏర్పాటు చేసి, పెద్దయెత్తున నదీగర్భంలో యంత్రాలు ఏర్పాటు చేసి వందల టిప్పర్లతో ఇసుక, తువ్వమట్టి తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు చేతులు కట్టుకుని చూస్తూ ఉండడాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు.

**పి.గన్నవరం తహశీల్దారు క్రిమినల్ కేసులు పెట్టాలి..** వశిష్ట గోదావరి ఎడమ ఏటిగట్టు దిగువన లంక భూముల్లో నదీపాయల్లో అక్రమంగా తవ్వకాలు చేస్తున్న మాజీ ఎంపిపి కొడుకు, కొందరు వైసీపీ నాయకులపై తహశీల్దార్ క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న ఎందుకు ఉపేక్షిస్తున్నారు అర్థం కావడం లేదని ప్రజలు చెబుతున్నారు. అటువంటి ముఠాలపై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు టిప్పర్లు,పొక్లైన్లను సీజ్ చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కలెక్టర్ మహేష్ కుమార్ చర్యలు తీసుకోవాలి..** ఇసుక, తువ్వమట్టి అక్రమ తవ్వకాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లేలా అక్కడి మాఫియా దొంగలు చేస్తున్న తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శిశువు అపహరణ

మొదటిపేజీ తరువాయి

కళ్లుగప్పి ఎత్తుకెళ్లడం జరిగింది. బిడ్డను తీసుకువెళ్లిన మహిళ ఎంతసేపటికి రాకపోవడంతో బిడ్డ తల్లి సిబ్బందికి ఈ విషయం తెలియజేయడంతో వారు చుట్టుపక్కల వెతికారు. పుట్టిన బిడ్డ అపహరణకు గురైనట్లు తెలుసుకున్న బిడ్డ తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారుఈదృశ్యాలన్నీ ఆసుపత్రి సీసీ టీవీ కెమెరాలలో రికార్డు కావడంతో వెంటనే అప్రమత్తమైన ఆసుపత్రి వర్గాలు ఈసమాచారాన్ని పోలీసులు తెలియజేశారు. దీనిపై వెంటనే స్పందించిన స్థానిక డిఎస్పి జి.సాయి ప్రశాంతి, సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రంపచోడవరం పరిసర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లు, చెక్‌పోస్ట్‌లు అప్రమత్తం చేసి వాహనాలు తనిఖీ మొదలుపెట్టారు. ఇదిలా ఉండగా ఆసుపత్రి నుంచి 5 రోజులు శిశువును అపహరించిన మహిళ భద్రాచలం ఎక్స్‌ప్రెస్ ఎక్కి ఘాట్ రోడ్డు మీదుగా భద్రాచలం వెళు తుండగా చింతూరులో కాపు కాసిన పోలీసులు మాయ లేడీని అపహరణకు గురైన శిశువుతో సహా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. శిశువును వెంటనే చింతూరులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేశారు. ఈ ఘటనలో పోలీసులు చొరవ చూపి సామాజిక మాధ్యమం ద్వారా వెంటనే విస్తృత ప్రచారం చేయడంతో అపహరణకు గురైన శిశువు వెంటనే దొరకడంతో అందరూ సంతోషం వ్యక్తం చేశారు. శిశువును అపహరించిన మహిళ ఎక్కడి నుంచి వచ్చింది, పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అపహరణకు గురైన శిశువును తల్లిదండ్రులకు అప్పగించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో శిశువు అపహరణకు సిబ్బంది నిర్లక్ష్యం కారణాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** మండల కేంద్రం ఆత్రేయపురంలో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ టి.అశోక్ చెప్పారు. మంగళ వారం గ్రామంలో వోల్టేజ్ సమస్య ఉన్నందున మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు విద్యుత్‌శాఖ అమలాపురం సర్కిల్ సూపరింటెండ్ ఇంజనీర్ ఎస్. రాజబాబు ట్రాన్స్ఫార్మర్లు శాంక్షన్ ఇచ్చినందున ఆత్రేయపురంలో ఓల్టేజ్ సమస్య తీర్చటం కోసం బండారు కాలనీలో ఉన్న 63 కెవి ట్రాన్సఫార్మర్ తీసి 100కెవి పెట్టి చిన్న హరిజనపేటలో వొల్టేజ్ సమస్య తీర్చడం కోసం 63 కెవి పెట్టడం జరిగింది. దీంతో గ్రామంలో వోల్టేజ్ సమస్య తీరిందని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇన్చార్జి అధికారి జీ.వీరపాండ్యన్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పట్టణం ప్రకాశం స్ట్రీట్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఇన్చార్జి అధికారి జీ.వీరపాండ్యన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కలిసి పరిశీలించారు. యూపీహెచ్‌సిలోని రిజిస్టర్లను తనిఖీ చేసి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలు, వార్డులు, ఫార్మసీలోని మందుల వివరాలు, మరుగుదొడ్డు, పారిశుద్ధ్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటా సర్వే వివరాలు ఆరా తీశారు. వేసవి దృష్ట్యా సంభవించే అనారోగ్యాల పట్ల వైద్యాధికారుల ప్రభుత్వ వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జి అధికారి వీరపాండ్యన్ వైద్య సిబ్బందికి సూచించారు. అదేవిధంగా క్యాన్సర్, డయాబిటిస్ ఇతర వ్యాధుల సంబంధించి ఇంటింటి చేస్తున్న ఎన్సీడీ–3.0 సర్వేను సక్రమంగా నిర్వహించి, అవసరతను బట్టి ఆసుపత్రులకు రిఫరల్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జె. నరసింహానాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. ఆర్. రమేష్, డా.ప్రభాకర్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఎంపీ సానా సతీష్ బాబు కీలక భేటీ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** నేడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిని కలిసి రాష్ట్ర అభివృద్ధి గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని, పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని ప్రత్యేకంగా రాజ్యసభలో తెలుగుదేశం పాత్ర గురించి కూలంకషంగా చర్చించారని. రాబోయే రోజుల్లో టీడీపీ రాజ్యసభలో ఎలా వ్యవహరించాలి అనే దానిపై పెద్దలు శ్రీ అమిత్ షా గారితో విలువైన చర్చ జరిగిందని. కాకినాడ వాస్తవ్యులు ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# ఏడాదిలో లక్షా 75 వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఉచిత కుట్టుమిషన్ శిక్షణకార్యక్రమాలను మంత్రిసుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే రామచంద్రపురంలో 2 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కో కేంద్రంలో 120 మంది 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు 3 నెలలపాటు (90 రోజులు )కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉదయం, సాయంత్రం ఇస్తామన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి కుట్టడానికి బట్టల ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన వారు సుమారుగా 180 మంది వరకు గుర్తించామని అన్నారు. వీరిచేత చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామని, 40 సంవత్సరాల లోపు వితంతువులకు ఎంబ్రాయిడరీ కోర్స్ ఉచితంగా నేర్పిస్తూ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రోజుకు రూ.300 రూపాయలు వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. త్వరలో రామచంద్రపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాలలో నియోజకవర్గంలోని పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుకున్న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పి వేణుగోపాలరావు, కాజులూరు తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు, అలింకో (ALIMCO) ప్రతినిధులు,కూటమి నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# ముక్కామలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో ఏప్రిల్ ఒకటో తేదీ మంగళవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గడప గడపకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా పేద ప్రజల సంతోషం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఏప్రిల్ 1వతేదీ మంగళవారం పెరవలి మండలంలోని ముక్కామల గ్రామంలో ఇంటింటికి, గడప గడపకు వెళ్లి మంత్రి కందుల దుర్గేష్ వృద్ధులు,దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్వయంగాసామాజిక భద్రతాపెన్షన్లు అందించారు ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్న భరోసానిచ్చారు. సకాలంలో పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకుఅండగాఉంటున్నకూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# భాజపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి - చిలుకూరి



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ సూచించారు. మంగళవారం ఏలేశ్వరం టౌన్ లో భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం నాలుగు మండలాలలో ప్రతీ గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని కార్యకర్తలు సూచించారు.

అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలోనూ స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరిచి పూలతో అలంకరించి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించి వారి దేశానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీ య జనతా పార్టీ నాయకులు పైలబోసు ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు పైల అయ్యప్ప రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ ఏలేశ్వరం రూరల్ మండల పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా యువ మోర్చ నాయకులు గరిక నాగు ప్రతిపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు వెలుగుల హరే రామ్ ప్రతిపాడు నియోజకవర్గ పార్టీ జనతా పార్టీ కౌన్సిల్ మెంబర్ కర్రీ ధర్మరాజు, యువ మోర్చ నాయకులు ముళ్ళ మాధవ్, ఆలేటి నాగేశ్వరరావు, రూరల్ మండల వైస్ ప్రెసిడెంట్ గొడుగు నల్ల అబ్బాయి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం, శ్రీ వాసవి కళానికేతన్ మరియు ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉగాది సేవా పురస్కారాల కార్యక్రమానికి సినీ నటులు, గాయకులు, శ్రీపాద జిత్ మోహన్ మిత్ర విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట కుమార రామం లక్ష్మీ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం అధ్యక్షులు బ్రహ్మ శ్రీ. వేలివెంటి నాగ వర ప్రసాద్ (రాజా) మరియు విశిష్ఠ అతిథులు చేతులమీదుగా ముత్య శంకరరావు వ్రాసిన శంకరాంతరంగం పుస్తక ఆవిష్కరణ జరిగింది . అనంతరం కిడ్నీ సమస్యతో బాధపడుతున్న చిన్నారికి 30000 చెక్కు మరియు గోసంరక్షణ కోసం రేడియం మెడబెల్టు అందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథులు మాట్లాడుతూ, ఈ సంస్థ వారు అన్ని రంగాలలో సేవలందిస్తున్న వారిని ఇలా గుర్తించి, పురస్కారాలను ఇవ్వటం గొప్ప కార్యక్రమం అని, ఎందరో కళాకారులు గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంప్రదాయ, కూచిపూడి నృత్యాలు ఎంతగానో అలరించాయి. పంచాంగ కర్త దారముక్కల అనిల్ కుమార్ శర్మ పంచాంగ శ్రవణం చేసారు .అనంతరం ముగ్గులపోటి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ



కార్యక్రమానికి దిశా అభ్యుదయ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పన్నాల లక్ష్మీ కన్స్యూమర్ రైట్స్ జాతీయ అధ్యక్షులు సాయి రమేష్, కుమార రా%శీ% హై కోర్టు అడ్వకేట్ తులసి సభాపతి మంగళంపల్లి చంద్రశేఖరం, నాగఫణి శర్మ, ఆదుర్తి విశ్వ మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన పెద్దాపురం ఎమ్మెల్యే



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధి ప్రధాన కూడలి ప్రాంతాల్లో ప్రజల దాహార్తి సమస్య తీర్చేందుకు సామర్లకోట పురపాలక సంఘం, బసవి రెడ్డి సత్రం, లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మంగళవారం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప,కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ ఎండ వేడిమి అధికంగా ఉండడంతో సామర్లకోట పట్టణంలో సుమారు 5 చలివేంద్రాలను ఏర్పాటు చేసి నేడు ప్రారంభించామన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం సామర్లకోట పట్టణానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే కౌన్సిల్ అభ్యంతరాలు తెలిపి అత్యవసర పనులను జరగకుండా అజెండాను వాయిదా వేయడం జరుగుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలు ఎటువంటి పనులు చేయకపోగా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు చేపట్టడంతో ఇప్పుడు కూడా అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఏదేమైనా ప్రభుత్వం పరంగా నిధులను తీసుకొచ్చి సామర్లకోట మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన ఎ.శ్రీ విద్య, విత్తనాల వెంకటరమణ,యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీష్ మోహన్,బడుగు శ్రీకాంత్,సరోజ వాసు,పిట్టా జానకి రామారావు,బలుసు వాసు, నూతలపాటి అప్పాలకొండ,చిత్తులూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంవద్ద చలివేంద్రాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి, కూటమి నాయకులు, సిబ్బంది వెంకటరమణ, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం నందు చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప, టిడిపి మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజుతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు- ఎంపిడిఓ



**పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల దాహార్తి తీర్చేందుకు మండలంలోని 23 గ్రామాలలో నీటి తొట్టెలు నిర్మించనున్నట్లు పెద్దాపురం ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు. మంగళవారం మండలంలోని వడ్లమూరు గ్రామంలో నీటి తొట్టె ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమం ఎంపిడిఓ చేతుల మీదుగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.33వేలు విలువతో ఒకొక్క మంచినీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు దేవళ్ళ సతీష్, ఎన్ఆర్ఇజిఎస్ జెఇ సతీష్ కుమార్, ఎపిఓ సుధీర్, పంచాయతీ సెక్రటరీ కళావతి, ఉపాధి టిఎ దుర్గాప్రసాద్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో సిఐ విజయ్‌శేఖర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని మంగళవారం పెద్దాపురం సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.విజయ్ శంకర్ తన కుటుంబ సభ్యులుతో కలసి శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం జమున నగర్ బ్రిడ్జికి శంకుస్థాపన



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఏప్రిల్ నెల మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద వృద్ధాప్య, ఒంటరి మహిళల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మానసిక దివ్యాంగుల తదితరులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం మంగళవారం సామర్లకోట మండలం, మాధవపట్నం వద్దనున్న జమునకాలనీలో పింఛన్ల పంపిణీలో జిల్లా ఇన్చార్జి అధికారి జీ. వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప,కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జమున కాలనీలో వృద్ధాప్య పింఛనుదారు షేక్ హాసిని మున్నీషా,వితంతు పింఛన్దారు మోటూరి కాటమ్మ, వృద్ధాప్య పింఛను దారు చప్పిడి రాఘవ గృహాల వద్దకు వెళ్లి నేరుగా పింఛన్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పింఛన్ల లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల సొమ్ము సక్రమంగా అందుతుందా.., ఏ సమయానికి పింఛన్లు ఇస్తున్నారు, పింఛన్లు మీ గృహం వద్దనే ఇస్తున్నారా, పింఛన్ల పంపిణీ చేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా..? అంటూ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమునా నగర్లోని తోలుబొమ్మ కళాకారులతో మాట్లాడారు. అనంతరం జమునా నగర్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 70 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జ్ కు జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, కుడా చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి జీ వీరపాండ్యన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే క్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఈ సమస్యలను సరి చేసేందుకు జిల్లాలకు ప్రత్యేక ఇన్చార్జ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత కిందరాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో సక్రమంగా చేపట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ తీరుపై లబ్ధిదారులకు ఈనెల నుంచి ఐవీఆర్‌ఎస్ కాల్స్ పంపించడం జరుగుతుందన్నారు. ఈ ఐవీఆర్‌ఎస్ కాల్స్‌ద్వారా పింఛను తీసుకోవడంలో ఎదురైన సమస్యలను నేరుగా తెలపవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పశువులకు అవసరమైన తాగునీరు అందుబాటులో ఉంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 350 నీటి తొట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సుమారుగా 2వేల పశువుల షెడ్లు ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించినట్లు ఆయనతెలిపారు. గతనెలలో పల్లె పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందిన్నారు. రానున్న రోజుల్లో సీసీ డ్రైన్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కూడాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పింఛన్ల పంపిణీలో సచివాలయం సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉద్యోగరీత్యా ఇబ్బందులు పడడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందర్భంగా హెచ్చరించారు.

పెద్దాపురం శాసనస భ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ జమున నగర్ కాలనీ కాకినాడ పట్టణానికి దగ్గరగా ఉన్న అభివృద్ధికి చాలా దూరంలో ఉందన్నారు.

కాలుని వాసులు ఎన్నో సంవత్సరాలగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ. 70 లక్షలతో నేడు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలవుతుందా లేదా అనేదానిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు జిల్లాలకు ప్రత్యేక ఇన్చార్జ్ అధికారులను నియమించారన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన పదినెలల్లోనే పెద్దాపురం నియోజకవర్గంలో సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం నిధులు రూ. 50 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందిన్నారు. కాంద్రకోటలోని బ్రిడ్జి నిర్మాణం మొత్తం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్. మల్లి బాబు, డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, డీఎం అండ్ హెచ్‌ఓ డా. జె. నరసింహ నాయక్, ఏపీడి వసంత మాధవి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, సామర్లకోట మండలం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోట పట్టణ పార్టీ అధ్యక్షులుగా భావన్నారాయణ



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగినిడి భావనారాయణ ఏన్నికయ్యారు మంగళవారం ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మండలాలు, పట్టణాలకు అధ్యక్షులను ఎంపికచేసి ఆ జాబితాను రాష్ట్ర అధిష్టానానికి పంపించడం జరిగిందన్నారు.

అనంతరం దీనిపై దృష్టి సారించిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధిష్టానం, అధ్యక్షులు వైయస్ షర్మిలరెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయబడిన జాబితాను అమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. కాగా సామర్లకోట పట్టణ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన భావన్నారాయణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు అభిమానులు అభినందనలు తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీనివాసరావుకు సత్కారం



ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రైవేట్ సింగిల్ మేనేజ్మెంట్ పాఠశాలల్లో పర్యవేక్షణ కమిటీలో ఏలేశ్వరానికి చెందిన డి శ్రీనివాసరావు నియామకం కావడం పట్ల స్థానిక ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఆయనను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రైవేటు విద్యాసంస్థల్లో 25% సీట్లు కేటాయింపు పర్యవేక్షణకై,కేటాయించిన సీట్లకు ఇచ్చే ఫీజును నిర్ణయించుటకై ఏర్పరిచిన కమిటీలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులుతో పాటుగా యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఫెడరేషన్ చైర్మన్ గా ఉన్న ఏలేశ్వరం ప్రైవేట్ స్కూల్స్ మండల్ అసోసియేషన్‌కి చెందిన డి.శ్రీనివాసరావు అను నన్ను ఒక కమిటీ మెంబర్ గా తీసుకోవడం జరిగింది అన్నారు. మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర రాంబాబు, ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డివివి సత్యనారాయణలు మాట్లాడుతూ సెల్ఫ్ సస్టైనింగ్ సింగిల్ మేనేజ్మెంట్ స్కూల్స్ యొక్క వాణిని బలంగా వినిపించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. సన్మాన గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ యూపీఈఐఎఫ్ చైర్మన్ బాధ్యతను కల్పించిన యూపీఈఐఎఫ్ ఫౌండర్ మతకుమల్లి విజయ్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రైవేటు విద్యాసంస్థల యొక్క సాధకబాధకాలను కమిటీ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పైల రాణా ప్రతాప్, లంక లక్ష్మణ్ కుమార్, చలంచర్ల రత్నాజీ, శ్రీనివాస్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు ధర్నా**




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఆప్కోస్ రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయడం దారుణమని సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్ అన్నారు. అప్కోస్ రద్దుకు నిరసనగా ఎపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్కోస్ రద్దుచేయడమంటే మరలా కార్మికులను రోడ్డున పడేయడమే అని భావించవలసి వస్తుందని, గతంలో ఆప్కోస్ స్థానంలో మున్సిపల్ శానిటేషన్ వర్కర్లను, ఇంజనీరింగ్ వర్కర్లను, పర్మినెంట్ చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పింని, కాని ఆ మాటలు నెట్టివేశారని, ఆప్కోస్ రద్దు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలని, మున్సిపల్ శానిటేషన్, ఇంజనీరింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఆందోళనలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివకోటి అప్పారావు, వర్రే గిరిబాబు, సింగంపల్లి సింహాచలం, వెంకటరమణ, ప్రభాకర్, సురేష్, రమేష్,సత్యనారాయణ, దుర్గ, పైడమ్మ, భవాని, మడికి మోహనరావు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలిట్ బ్యూరో జనార్దన్ జన్మదిన వేడుకలు



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,పొలిట్‌బ్యూరో సభ్యులు టీ.డీ జనార్దన్ పుట్టినరోజు వేడుకను ఆయన అభిమాని సాధనాల శివాజీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమాని వృద్ధాశ్రమం అంధుల ఆశ్రమాలలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆయన చేతుల మీదగా వృద్ధులకు,అంధులకు ఫ్రూట్స్ పంచి, భోజన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహమూర్తి, పచ్చిపులుసు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## డయాల్సిస్ పెషేంట్‌కు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్

**- కిడ్నీ వ్యాధిగ్రస్తునికి 30,000 అందజేత**
**- టిడిపి నాయకులు జిటి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** డయాల్సిస్ పెషేంట్‌కు భరోసాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ నిలుస్తుందని మండల టీడీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణ జాల తాతారావ్ అన్నారు. మంగళవారం మారేడు బాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో కిడ్నీ వ్యాధితో భాధపడుతు డయాల్సిస్ చేయించుకుంటున్న కోసూరి తమ్మరావుకి కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది అందచేశారు.

మూడు నెలల క్రితం పింఛన్ మంజూరు కాగా అనివార్య కారణాలవల్ల తమ్మారావు పింఛన్ తీసుకోకపోవడంతో పింఛన్ నెలకు 10,000 చొప్పున 30000 రూపాయలు తమ్మారావుకు సర్పంచ్ తొంటా ఆదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, టీడీపీ బూత్ ఇంచార్జి కొచ్చా కాసులమ్మ, కోసూరి లోవవీరవెంకటరెడ్డి, వంచంగి సచివాలయ కార్యదర్శి సుమర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక ఫించన్లు పంపిణీ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప



సామర్లకోట,మేజర్‌న్యూస్ : ఏప్రిల్ నెల మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద వృద్ధాప్య, ఒంటరి మహిళల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మానసిక దివ్యాంగుల తదితరులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం మంగళవారం సామర్లకోట మండలం, మాధవపట్నం వద్దనున్న జమునకాలనీలో పించన్ల పంపిణీలో జిల్లా ఇన్చార్జి అధికారి జీ. వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జమున కాలనీలో వృద్ధాప్య పింఛను దారు షేక్ హాసిని మున్నిషా, వితంతు పింఛన్దారు మోటూరి కాటమ్మ, వృద్ధాప్య పింఛను దారు చప్పిడి రాఘవ గృహాల వద్దకు వెళ్లి నేరుగా పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పింఛన్ల లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల సొమ్ము సక్రమంగా అందుతుందా.., ఏ సమయానికి పింఛన్లు ఇస్తున్నారు, పింఛన్లు మీ గృహం వద్దనే ఇస్తున్నారా, పింఛన్ల పంపిణీ చేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా..? అంటూ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జమునా నగర్లోని తోలుబొమ్మ కళాకారులతో మాట్లాడారు. అనంతరం జమునా నగర్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జ్ కు జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, కుడా చైర్మన్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి జీ వీరపాండ్యన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే క్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా..ఈ సమస్యలను సరి చేసేందుకు జిల్లాలకు ప్రత్యేక ఇన్చార్జ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో సక్రమంగా చేపట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ తీరుపై లబ్ధిదారులకు ఈ నెల నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ పంపించడం జరుగుతుందన్నారు. ఈ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పింఛను తీసుకోవడంలో ఎదురైన సమస్యలను నేరుగా తెలపవచ్చన్నారు.

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పశువులకు అవసరమైన తాగునీరు అందుబాటులో ఉంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 350 నీటి తొట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సుమారుగా 2వేల పశువుల షెడ్లు ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించినట్లు ఆయన తెలిపారు. గత నెలలో పల్లె పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందిన్నారు. రానున్న రోజుల్లో సీసీ డ్రైన్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కూడాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పింఛన్ల పంపిణీలో సచివాలయం సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉద్యోగరీత్యా ఇబ్బందులు పడడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందర్భంగా హెచ్చరించారు. పెద్దాపురం శాసనస భ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ జమున నగర్ కాలనీ కాకినాడ పట్టణానికి దగ్గరగా ఉన్న అభివృద్ధికి చాలా దూరంలో ఉందన్నారు. కాలుని వాసులు ఎన్నో సంవత్సరాలగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.70 లక్షలతో నేడు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలవుతుందా లేదా అనేదానిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు జిల్లాలకు ప్రత్యేక ఇన్చార్జ్ అధికారులను నియమించారన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన పదినెలల్లోనే పెద్దాపురం నియోజక వర్గంలో సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందిన్నారు. కాండ్రకోట లోని బ్రిడ్జి నిర్మాణం మొత్తం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఎం అండ్ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, ఏపీడి వసంత మాధవి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, సామర్లకోట మండలం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సరఫరాలో గారపాటిని ఆదర్శంగా తీసుకోవాలి

- లొల్ల లాకుల వద్ద డిస్ట్రిబ్యూటరీ నీటి సంఘాల సమావేశం
- ఎమ్మెల్యే బండారు సోదరుల ఆధ్వర్యంలో గారపాటికి ఘన సత్కారం
- జనసేనలో డైనమిక్ లీడర్ గారపాటి అంటున్న ఇంచార్జి బండారు శ్రీనివాస్

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** అపర భగీరథుడుగా ప్రఖ్యాతి గాంచిన సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు ఏర్పాటు చేసిన తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాలువల ద్వారా ప్రవహిస్తున్న సాగునీటిని సద్వినియోగం చేసుకుని శివారు ప్రాంతాలకు సైతం సాగునీరును అందించి బంగారు పంటలను పండించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. అలాగే సాగునీటి వ్యవస్థకు వన్నె తెచ్చిన చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస చౌదరి నియోజకవర్గంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా తీసుకుని కాలువలను అభివృద్ధి చేసి సాగునీరు అందించవలసిన బాధ్యత తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు, ఆత్రేయపురం మండలంలోని లొల్ల లాకుల వద్ద మంగళవారం నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి మాట్లాడుతూ వ్యవసాయంపై అనేక మంది రైతులు అధారపడ్డారన్నారు, వారందరికి సర్కియైన సమయానికి సాగునీరు అందించడం తమ తక్షణ కర్తవ్యమన్నారు. గత ఐదేళ్ల కాలంలో పంటకాలువను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో సాగునీటి సంఘాల అధ్యక్షుల నియామకం జరిగిన తరువాత ఆలమూరు మండలంలోని అనేక కాలువలను వ్యయ ప్రయాసలకోర్చి అభివృద్ధి చేశామన్నారు. ఇప్పటికే మండలంలోని అనేక కాలువగట్లు ఆక్రమణలకు గురికావడంతో పూడిక తీసేందుకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు, ఒకప్పుడు ట్రాక్టర్లు యధేచ్ఛగా తిరిగే కాలువ గట్లు ప్రస్తుతం సైకిల్‌పై వెళ్లే అవకాశం కూడా లేదని



ఆయన ఆవేదన చెందారు. కాలువగట్ల ఆధునీకరణకు అధిక నిధుల మంజూరు చేయడంతో పాటు ఇరిగేషన్, ఎన్ఆర్‌జీఈఎస్ శాఖలు తమకు అండగా నిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారును కోరారు.

**-ప్రశంసల వెల్లువ..**చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తరువాత గారపాటి శ్రీనివాస చౌదరి కాలువలఅభివృద్ధికి తీసుకున్న చర్యలపట్ల నియోజకవర్గ సాగునీటి సంఘాల సమాఖ్య, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు అభినందనలతో ముంచెత్తారు. స్వంత నిధులను సైతం వెచ్చించి రైతులకు సక్రమంగా సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కృషి చేసిన గారపాటిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు నేతలు సూచించారు, అనంతరం ఎమ్మెల్యే బండారు, జనసేన నేత బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా నీటి సంఘం చైర్మన్లకు ఘన సత్కారం జరిగింది.

# వేసవిలో పశువుల దాహార్తి తీర్చడానికి నీటితొట్టెల నిర్మాణం

- కలెక్టర్ ప్రశాంతితో కలిసి ముక్కామలలో నీటితొట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** రానున్న వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చడానికి నీటి తొట్టెల నిర్మాణాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో పశు వైద్యశాల వద్ద నీటితొట్టే నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రశాంతితో కలిసి మంత్రి దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.50.24 లక్షల అంచనాతో 157 పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని 11 మండలాల పరిధిలో 157 పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టాము అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో ఈ పనులను ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి. ఈ కార్యక్ర మంలో ఎన్నా ర్జియస్, వెటర్నరీ ఉన్నతాది. కారులతో పాటు మండల గ్రామస్థాయి అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాడి రైతులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వం కార్డులు అందజేసిన టిడిపి నాయకులు తాతారావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఉల్లాకలపాడు గ్రామంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్డులు మండల టిడిపి నాయకులు గణజల తాతారావు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగుదేశం కోటి సభ్యత్వాలలో మనమూ ఉండడం మనకి గర్వకారణమన్నారు. మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో గల రెండు బూత్ లకు సంబందించిన పార్టీ నాయకులకు సభ్యత్వ కార్డులు మంగళవారం తాతారావ్ చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి కొచ్చా కాసులమ్మ, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, పార్టీ మహిళా నాయకులు రామిశెట్టి గంగ, పోలిశెట్టి సూర్యావతి, కోసూరి మల్లమ్మ, కాసులమ్మ, పార్వతి, కోసూరి సీతారత్నం, యూత్ నాయకులు కోసూరి లోవ వీరవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

- ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీల్లో ఐటీడీఏ పీవో



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆదేశించారు. స్థానిక పిఎంఆర్‌సి భవనంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లోని వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది సెలవు దినాలు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉండి ప్రజలకు వివిధ రకాల సేవలు అందించాలని ఆయన అన్నారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది చేస్తున్న కార్యక్ర మాలపై పిఓ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,సిబ్బంది సెలవు రోజులలో మినహా పని రోజుల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# భవిష్యత్తులో సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు





**- సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్**
**- వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి**
**- నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ,**
**సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ జిల్లా రైతులకు భవిష్యత్తులో సాగు తాగు నీటిఇబ్బందులు తలెత్తకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు, సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్లలాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని, సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును ప్రత్యేకంగా కోరడం జరిగిందని, మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగంపై ఆధారపడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని, ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని, అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్‌లు పని చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా లొల్లలాకుల పరిధిలో ఆక్రమణలు తొలగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారుల ఆదేశించారు. కోనసీమ జిల్లా అంతటికి సాగు, త్రాగునీటిని అందించే సెంట్రల్ డెల్టా కాలువలలో డ్రైనేజీ సిస్టం కలిపేస్తున్నారని, వాటి నరికట్టేందుకు అధికారులతో చర్చించి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని, లాకుల వద్ద సుందరీకరణకు తన వంతు 5 లక్షల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఇటీవల కొత్తపేట నియోజక వర్గంలో నీటి సంఘాల చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కే.వీ.సత్యనారాయణ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్‌రాజు, ఈస్ట్ అండ్ డెల్టా ఈఈ రామకృష్ణ, డ్రైనేజ్ డిఈ కిషోర్, ఏఈ ప్రసన్న, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యనిర్వహకకార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, మాజీ ఎంపీపీ పి.ఎస్.రాజు, చిలువూరి సతీష్ రాజు, జుజ్జవరపు హరిబాబు, సవ్వల జగన్నాథం,సర్పంచులు, ఎంపీటీసీలు, ఇరిగేషన్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం అమలాపురంకు చెందిన స్వామినాయుడు శిరీష దంపతులు రూ.1,11,600లు విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెన్టెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# డాక్టర్ పుసులూరికి ఉగాది పురస్కారం ప్రదానం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం, వాసవి కళానికేతన్ మరియు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు తెలుగు సంవత్సర ప్రారంభ సందర్భంగా శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉగాది పురస్కార వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు వరప్రసాద్ అధ్యక్షతన కాకినాడ వేద విజ్ఞాన ప్రతిష్టానం కమిటీ ఉపాధ్యక్షులు, అఖిల భారత జ్యోతిష సమాఖ్య రాజమండ్రి చాప్టర్ చైర్మన్ మరియు శ్రీ బాలా త్రిపుర సుందరి జ్యోతిష వేదిక ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ పుసులూరి సర్వేశ్వర ఫణి శర్మ (ధవళేశ్వరం)కు ఉగాది పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందచేసారు. ఫణి శర్మ జ్యోతిష రంగంలో అనేక అవార్డులను కైవసం చేసుకోవడమే కాక శ్రీవిద్య ఉపాసకులు, పూర్ణ దీక్షపరులుగా ఎంతో ప్రసిద్ధి చెందారు. జ్యోతిషరంగంలో సూర్యచంద్రులు వలే శాశ్వత స్థానంలో ఉన్న ప్రముఖ జ్యోతిషపండితులు డాక్టర్ చెరువుకుపల్లి లక్ష్మీనరసింహశర్మ ప్రియ శిష్యులుగా మరియు ఆత్మ పుత్రునిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. జలవనరుల శాఖ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ధవళేశ్వరంగ్రామంలో జన్మించిన ఫణిశర్మ జ్యోతిష్య రంగంలో విశేషంగా కృషి చేయడమే గాక దేశవ్యాప్తంగా మంచి కీర్తి ప్రతిష్టలను ఆర్జించడమే గాక పలుమార్లు రాజమండ్రి కేంద్రంగా జ్యోతిష సదస్సులను నిర్వహించడంతోపాటు ,జ్యోతిష రంగంలో ప్రసిద్ధులైన పలువురను ఆహ్వానించి వారందరిని సముచిత రీతిలో సత్కరించారు. అఖిల భారత జ్యోతిష్య సమాఖ్య న్యూఢిల్లీ కేంద్రంగా నిర్వహించబడుతున్న సంస్థను రాజమండ్రి చాప్టర్ గా ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రెండుసార్లు జ్యోతిష్య పరీక్షల నిర్వహించి విద్యార్థులలో ప్రతిభను గుర్తించడమే కాక వారికి జాతీయ స్థాయి సర్టిఫికెట్లతో సత్కరించే బాధ్యతను గత దశాబ్ద కాలంగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. పిఠాపురం కేంద్రంగా నిర్వహిస్తున్న శ్రీ పురోహితిక జ్యోతిష్య విజ్ఞాన పరిషత్‌కు ఉపాధ్యక్షులుగాను, కాకినాడ



చెరుకుపల్లి వేదిక్ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌కు కార్యవర్గ సభ్యులుగాను, శ్రీలంక మరియు చండీగర్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఆస్ట్రాలజీ స్పిరిచువల్ సైన్సెస్ జీవిత సభ్యులుగా, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. జ్యోతిషంగంలో విశేష అనుభవం కలిగి ఉండడమే కాక డాక్టర్ చెరుకుపల్లి ఆశయాలను సమాజానికి అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. అవార్డును స్వీకరించన డా.పుసులూరి మాట్లాడుతూ జీవితంలో ఇంతటి స్దానాన్ని చేరుకోగలిగానంటే స్వర్గీయ డా. చెరుకుపల్లి వారి శిక్షణే కారణమన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ జ్యోతిష రంగానికి మరింతగా సేవచేస్తానన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యనిచ్చిన గురువులకు వన్నె తెచ్చేవిధంగా బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. అవార్డు అందించినందులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ గోదావరిజిల్లా ఉపాధ్యక్షులు ఖండవల్లి సాయితేజ, జాతీయ అధ్యక్షులు రాచమల్లు సాయిరమేష్, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ప్రధానకార్యదర్శి రాచూరి రామకృష్ణ, కోశాధికారి ఆదుర్తి విశ్వమెహన్ తోపాటు అధిక సంఖ్యలో పలువురు పాల్గొన్నారు.

## మధ్వసభలో ఘనంగా ఉగాది వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రామారావుపేటలో ఉన్న మధ్వసభ ప్రాంగణంలో ఉగాది పర్వదిన వేడుకలు కమిటీ ప్రధాన కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. తొలుత కార్యవర్గ సభ్యులు రాచూరు శేషగిరిరావు స్వాగతం పలికారు. అనంతరం యాతగిరి పరశురామాచార్యచే పంచాంగ శ్రవణ జరిగింది. చిల్లరి హనుమంత ఆచార్, యాదగిరి మద్వేష్ లు ఉగాది పండుగ విశేషాలతో పాటు ఉత్తరాది మఠ స్వామీజీల యొక్క మహిమలను వివరించారు. కమిటీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ యాతగిరి పరుశురామ్ మాట్లాడుతూ భగవద్గీత మహిమను వివరించారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ నామస్మరణతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కమిటీకి దశాబ్ద కాలంగా అధ్యక్షులుగా వ్యవహరించి ఎంతోసేవచేసి ఇటీవల మరణించిన రాచూరి రాఘవేంద్ర స్వామిని స్మరించుకుంటూ కమిటీ భవనంలో ఆయన తైలవర్ణ చిత్రపటాన్ని పూర్వపు కార్యదర్శి డాక్టర్ సుసర్ల వెంకటరమణ బహుకరించగా వాటిని ఆవిష్కరించారు. ఉగాది పర్వదిన సందర్భంగా మధ్వ పురోహితులు మరియు వేద పండితులైన పరుశురామాచార్యులు, హనుమంత ఆచార్, యాతగిరి మద్వేషాచార్ తో పాటు డాక్టర్ పరశురామ్‌లను నూతన వస్త్రాలతో సుసర్ల చలపతి ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొందారు. చివరగా కోశాధికారి వేముగంటి రాము వందన సమర్పణచేసారు, వచ్చిన వారందరికీ యాతగిరి సంతోష్ తీర్థాన్ని ఇవ్వగా జయమ్మ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మధ్వ గృహస్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఆరో తారీఖున శ్రీరామ నవమి సందర్భంగా పరశురామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణం మధ్వసభ ప్రాంగణంలో జరుగుతుందని అందరూ పాల్గొని తీర్థప్రసాద సేకరించవలసిందిగా హనుమంత ఆచార్ కోరారు. యాతగిరి మధ్వ పంచాంగాన్ని మధ్వ గృహస్థులందరికీ ఉచితంగా యాతగిరి మద్వేష్ అందజేశారు.

## మాట తప్పని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**- పాటి సంపత్ కుమార్, బాచినేని శ్రీకాంత్**




**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని టీడీపీ జిల్లా నాయకులు పాటి సంపత్ కుమార్, ఐటీడీపీ క్లస్టర్ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, విజయభాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగు యువత నాయకులు పాటి సంపత్ ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులకు 4,000; వికలాంగులకు 6,000; సికెల్ సెల్, ఎనీమియా వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచి అవ్వ తాతలకు పెద్ద కొడుకుల ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, భారతదేశంలోనే ప్రథమంగా ఇంత పెన్షన్ ఇస్తున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని, అది మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పథకాలు అమలుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి





**– ఐటీడీఏ పీవో సింహాచలం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అమలు చేయుటకు ప్రతీ గిరిజన రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ శాఖ ప్రైమరీ సెక్టర్ సమావేశం ప్రాజెక్ట్ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ 7 మండలాలు పరిధిలోని గ్రామాలలో ప్రతి గిరిజన రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను గిరిజన రైతులకు చేరవేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతు ందన్నారు. ఈ సంవత్సరం గిరిజన రైతులను అభివృద్ధి చేయుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలన్నారు. ఈ సంవత్సరం వ్యవసాయ గ్రోత్ రేట్ పెంచే విధంగా రైతులకు అధిక దిగుబడి పెంచే విధంగా రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గిరిజన రైతుకు ఈ క్రాప్ బుకింగ్ చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని అటవీ హక్కుల చట్టం ద్వారా పట్టాలు పొందిన గిరిజన రైతులు జాబితా తయారుచేసి సమర్పించాలన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలోని సచివాలయాలకు సంబంధించిన సిబ్బందిని వ్యవసాయ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి సూచించారు. ఏజెన్సీ ఏడు మండలాలలో చనిపోయిన గిరిజన రైతులు జాబితా తయారుచేసి సమర్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీడి మామిడి పిక్కలు రైతులు దళారుల దగ్గర మోసపోకుండా, అదేవిధంగా తూకాల్లో మోసపోకుండా జీడిమామిడి పిక్కలు వీడీవీకె లు ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అలాగే పాడి పశువులు ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పశు బీమా పథకంతో రైతులకు ఉపయోగ పడే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలో మంజూరైన ఉపాధి హామీ పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి, పిఏఓ ఎల్. రాంబాబు, కె.సావిత్రి, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె.లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, విశ్వనాథం, చక్రధర్, సువర్ణ కుమారి, ఉపాధి పథకం ఏపీవోలు రెడ్డి బాబు, అరవాలు, స్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన వేసవి కార్యచరణ అమలు చేయాలి

**– కుటుంబ సంక్షేమ శాఖ కమీషర్ జి.వీరపాండ్యన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వర్షాలు ప్రారంభమైయ్యేలోపు రానున్న మూడు నెలల్లో జిల్లాలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులను ముమ్మరంగా నిర్వహించాలని, పటిష్టమైన వేసవి కార్యచరణ అమలు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమీషర్ జి.వీరపాండ్యన్ అధికారులను కోరారు.

మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అభివృద్దికి సంబంధించి తాను ప్రెజెంటేషన్ ద్వారా శాఖల సమర్పించిన అంశాలను జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆయనకు వివిరించారు. అనంతరం జిల్లా ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమీక్షా నివేదికలో పొందుపరచిన లక్ష్యాల సాధనకు ఆయా శాఖల అధికారులు అంకితభావంతో కృషిచేసి జిల్లాలను అన్నిటా ముందు నిలపాలని కోరారు. ప్రతీ మూడు నెలలకొకసారి జిల్లా ప్రగతిని ముఖ్యమంత్రి సమీక్షించ నున్నందున, వార్షిక లక్ష్యాన్ని త్రైమాసాలవారీగా లక్ష్యాలుగా విభజించుకుని ప్రణాళికాబద్దంగా వాటిని పూర్తిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వివిధ ఇంజనీరింగ్ శాఖలు చేపట్టిన నిర్మాణ, నిర్వహణ పనులను వానాకాలం మొదలైయ్యే లోపు సాధ్యమైనంత ఏక్కవగా చేపట్టాలన్నారు. అలాగే రానున్న 3 నెలల్లో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులు చేపట్టి, కూలీలకు పనులు, వేతనాలు కల్పించాలని కోరారు. అయితే వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని పనులను ఉదయం 11 గంటలలోపు, మద్యాహ్నం 4 గంటల తరవాత మాత్రమే చేయించాలని సూచించారు. రానున్న వేసవి మాసాల్లో ప్రజలకు త్రాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యతాంశంగా మున్సిపల్ కమీషన్లు, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేపట్టాలని, నీటివనరులన్నిటినీ క్లీనింగ్, ఫ్లష్టింగ్ చేయించాలని, నీటి ఎద్దడి ఎదురైయ్యే ఆవాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే వేసవి వడగాడ్పుల వల్ల ఎదురైయ్యే సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య శాఖ సమాయత్తం కావాలని, వడదెబ్బ బాధితుల వైద్యం కోసం పిహెచ్సిలు, సిహెచ్సిలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో 4 నుండి 6 పడకలతో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఎఎన్ఎం వద్ద 500, పిహెచ్సిలలో వెయ్యి, సిహెచ్సిలలో 5 వేలు, జిల్లా ఆసుపత్రిలో 10వేలు ఓఆర్ఎస్ పాకెట్లు సదా అందుబాటులో ఉంచాలని, అన్ని ఆంబులెన్సులో ఎమర్జెన్సీ రెస్క్యూ మెకానిజం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్దులు, పిల్లలు వడదెబ్బకు గురికుండా జాగ్రత్తలు పాటించేలా సూచించాలని, వడగాడ్పుల వల్ల ఎక్కడా మరణాలు జరుగకుండా చూడాలని కోరారు. దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లని నీరు, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. వేసవి శెలవులలో పిల్లలు కాలువలు, చెరువులు, కుంటలలో ఈతకు వెళ్లి ప్రమాదాలకు లోనుకాకుండా చూడాలని, ఈమేరకు తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. పశువులకు త్రాగునీటి కొరత లేకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన తొట్టెలలో నీటిని నింపాలన్నారు. పశువులతో పాటు వీధి కుక్కలు, పక్షులకు, వనజీవులకు త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేయాన్నారు. జిల్లాలో మొదలైన రబీ పంటల కోతలను త్వరితగతిన పూర్తి చేసి, వేసవి అపరాల పంటలు, తదుపరి ఖరీఫ్ పంటల సాగు సకాలంలో చేపట్టాలా రైతులకు సూచనలు జారీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. స్కిల్ డవలెప్మెంట్, జాబ్ మేళా కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాకు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన ప్రగతిని ప్రతి పక్షం రోజులకొకసారి సమీక్షిస్తామని, ఆయా శాఖలు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణలతో లక్ష్యాలను పూర్తి చేసి అన్నిటా జిల్లాను ముందువరసలో నిలపాలని ప్రత్యేక అదికారి వీరపాండ్యన్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిఆర్ఓ జె.వెంకట్రావు,జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డ్వామాపిటీ పి.వెంకటలక్ష్మి, డిఈఓ పి.రమేష్, డిఎంహెచ్ఓ జె.నరశింహనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో వృద్ధులకు పింఛన్ పెంపు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని, వృద్ధులకు, వితంతు వులకు ప్రతి నెలా ఒకటవ తేదీన ఆరంభించాలని వుండగా గత జగన్ ప్రభుత్వం సాకులతో వాయిదాలు వేసిన దాఖలాలు ఉన్నాయని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాకులు కాకుండా టంచనుగా పెన్షన్లు ఇస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని లొల్ల గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలా సాకులు చెప్పడం లేదని, ఒకటవ తేదీన సెలవు రోజు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ నెలకు బ్యాంకులకు వరుసగా సెలవులు రావడంతో ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీకి అడ్డు లేకుండా 29వ తేదీనే పెన్షన్ల సొమ్మును ఆయా అధికారులకు అందించారని గుర్తు చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని చెప్పారు. తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయల జగన్నాథం, ముక్కవల్లి శ్రీరామచంద్రమూర్తి, కల్లూరి పుత్ర సాయిరాం, మెడిద సత్తిపండు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోడిపాలెం చెరువు పూడిక తీత పనులు ప్రారంభం



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అల్లవరం మండలం గోడి గ్రామంలో గోడిపాలెం చెరువు పూడికతీత పనులు ప్రారంభం, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు మరియు ఎపి క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు,ఎంపీటీసీ కాండ్రేగుల వాణి,అచ్చుతుమ్,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ జాతర మహోత్సవాలు

**– భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక డైరీ ఫార్మ్ సెంటర్ నూకాలమ్మ మాన్యం నందు కొలువుతీరిన శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉగాది ఉత్సవాలను సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విచ్చేసి అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సంవత్సరం కూటమి హయాంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరంలో అన్ని అమ్మవారి ఆలయాల్లోని ఉగాది ఉత్సవాలు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సహకారంతో ఆలయ వద్ద ప్రత్యేక పూజలు బ్రహ్మాండంగా నిర్వహించారన్నారు. తెలుగు సంవత్సరాది అయినా ఉగాది పండుగ వస్తుందంటే చాలు ముందస్తుగా అమావాస్యకు అమ్మవార్లకు జాతర మహోత్సవాలు కొలహాలంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలను అలరించాయి, అందులోనూ శ్రీకృష్ణ సేవాసమితి బృందం ప్రతినిధి వాణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం ఆకట్టుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత, తెలుగుదేశం నాయకులు కసింకోటి శేఖర్, దేగల బాబ్జి, తుమ్మల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు తావు లేకుండా పింఛన్లు పంపిణి జరగాలి

**– జిల్లా ఇంచార్జి అధికారి పటాన్ శెట్టి**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సంతృప్తే కొలమానంగా, నిరంతర పర్యవేక్షణతో సామాజిక భద్రతా పింఛన్లు క్షేత్ర స్థాయిలో సజావుగా అవినీతికి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ చేయాలని జిల్లా ఇంచార్జ్ అధికారి పటాన్ శెట్టి రవి శుభాష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక రూరల్ మండల పరిధిలోని సవరప్పాలెం గ్రామంలో ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న తీరును, ఫేషియల్ యాప్‌లో నమోదు అక్విటెన్స్ స్వీకరణ ప్రక్రియలను ఆయన తనిఖీ చేసి పం పిణీ పరంగా గుర్తించిన చిన్న చిన్న లోపాలపై పలుసూచనలు ఆదేశాలు సిబ్బందికి జారీ చేశారు. లబ్ధిదారుల సంతృప్తే స్థాయిలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలలో నూటికి నూరు శాతం నాణ్యత కనిపించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు చేయడంపై అన్ని స్థాయిలలో ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. సంతృప్తే కొలమానంగా వివిధ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ ఐవిఆర్ఎస్ తదితర విధానాల ద్వారా లబ్ధిదారుల నుండి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా జిల్లా లకు గ్రేడ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు జిల్లావ్యాప్తంగా 2 లక్షల 35 వేల 887 మంది పింఛన్దారులు ఉన్నారని వీరికి రూ 100 కోట్ల 90 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు క్షేత్ర స్థాయిలో ఎంపీ డీవోలు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి పింఛన్లు పంపిణీ సజా వుగా సాగేలా మార్గనిర్దేశం, దిశా నిర్దేశం చేస్తున్నారని ఆ దిశగా సచివాలయ సిబ్బంది కూడా పనిచేసి సంతృప్తే కొలమానంగా విజయ వంతంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటి వద్ద పింఛన్ మొత్తాన్ని అందించేలా చూడాలన్నారు. మొదటి రోజు వివిధ కారణాల మూలంగా ఎవరైనా మిగిలి ఉంటే రెండో రోజు ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి ఎక్కువ దూరంలో పింఛన్ పంపిణీ చేయాల్సివస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు.

సమాజంలో పేద బల హీన వర్గాలు, వృద్ధులు, వికలాంగులు కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఇంటి వద్ద పింఛన్ అందించాలని సంకల్పించిందన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్ ఇవ్వాలని ఉద్దేశ్యంతో జియో టాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. దీని వల్ల పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములు త్వరగా అందించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ భరోసా అందుతుందని దీనివల్ల వయో వృద్ధులు పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ పింఛన్‌దారులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల కూడా అవగాహనను పెంపొందించాలన్నారు. ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సంక్షిప్త సందేశాన్ని ముందుగా వినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాయినాథ జై చంద్ర గాంధీ, ఎంపీడీవో వి.బాబ్జి రాజు, డీపీఎం అన్నపూర్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 37 & 10వ డివిజన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని పింఛన్‌దారులకు కొండబాబు చేతుల మీదుగా పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన ఉదయమే అధికారులు వచ్చి లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం జరుగుతుందని, పేదవాడి ఆర్థిక అభివృద్ధికి ఆనాడు అన్న ఎన్టీఆర్ పెన్షన్ పథకం ప్రవేశపెట్టగా నేడు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెంచును దారులకు ఇచ్చిన మాట ప్రకారం 4 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, కాకినాడ నగరంలో 29,396 లబ్ధిదారులకు 12 కోట్ల 74 లక్షల రూపాయల అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లాడి గంగాధరం, మూగు రాజు, ఏరిపిల్లి రాము, చోడిపిల్లి సతీష్, మోస పేతురు, ఎరిపిల్లి అబ్బాయి, కొంద్రు తాతారావు, ఎల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల ముసుగులో చీలిక తెస్తే నిలదీస్తాం




**– సంఘాన్ని విడదీస్తే ఆమరణ దీక్ష చేస్తా**

**– సంఘ నాయకులు వరదా సూరిబాబు**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆర్యవైశ్యసంఘం బైలాకు విరుద్ధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా సంఘాన్ని నియమించడాన్ని జిల్లా వైశ్య నాయకులు తప్పు పట్టారు. అమలాపురం శ్రీవాసవి ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన సమావేశానికి జిల్లా లోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు కంచర్ల బావి పాల్గొన్నారు మండల అధ్యక్షులు ఏవిధముగా కోరితే ఆ విధంగా వారితో ప్రయాణం చేయడానికి నాకు అభ్యంతరం లేదని ఆయన అన్నారు కుసుమంచి పాపారావు మాట్లాడుతూఎవర్ని పిలవకుండా జిల్లాలో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో ఆయన తప్పు పట్టారు. వాట్సాప్ ద్వారా సంఘాలను విడదీస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. అందర్నీ కలుపుకుని వెళదాం. ఇక్కడ సంఘం పెద్దలతో ఆలోచించాలి. మీరు ఎన్నుకున్న సంఘం చెల్లదు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు ఈ విషయంపై పునరాలోచన చేయకపోతే తమ పోరు సాగుతుందని సమావేశంలో తేల్చి చెప్పారు. సంఘాన్ని విడదీసి బైలాకు విరుద్ధముగా మండల అధ్యక్షులు ప్రమేయంతో గాని లేకుంటే జిల్లా ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షుల ప్రేమతో గానీ కాణిపక్షంలో రాష్ట్ర మహాసభ సభ్యత్వం కలిగిన వారి ఓట్లతో గాని ఎన్నిక జరపకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని సంఘ నాయకులు వరదా సూరిబాబు హెచ్చరించారు. ఈ సమావేశంలో అమలాపురం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నంబూరి నరేష్, తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ కోశాధికారి కంచర్ల కృష్ణ మోహన్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ప్రగళ్లపాటి కనకరాజు, కొల్లూరి చినబాబు, పల్లపోతు బంగారం, తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు యెందూరి సీత, జిల్లా సంఘ నాయకులు సింగంశెట్టి కుమార్, నంబూరి సత్యనారాయణమూర్తి, కాళ్ళకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశీయ నౌకారంగం అభివృద్ధికి కోస్టల్ షిప్పింగ్ బిల్లు దోహదం

**– కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేశీయ నౌక రంగం అభివృద్ధితో పాటు మారిటైం రంగంలో ఉపాధి అవకాశాలు పెంపొం దించేందుకు కోస్టల్ షిప్పింగ్ బిల్లు దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అభిప్రాయ పడ్డారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న కోస్టల్ షిప్పింగ్ బిల్లు-2024 పై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. భారతదేశం 7,500 కి.మీ. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్నప్పటికీ సరుకు రవాణా కేవలం 7 శాతం మాత్రమేనన్నారు. ఈ బిల్లు ద్వారా తీర ప్రాంతంలో సరుకు రవాణా సులభతరం అవుతుందని, తద్వారా రవాణా ఖర్చులు తగ్గడంతోపాటు దేశీయ నౌకారంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదం చేస్తున్నారు. కోస్టల్ షిప్పింగ్‌బిల్లులో తీర ప్రాంతంలో చమురు అన్వేషణ మరియుపరిశోధనలను చేర్చడం అభినందనీయ మని, తద్వారా దేశంలో చమురు అన్వేషణలకు మరింత ఊతం లభిస్తుందన్నారు, అలాగే షిప్పింగ్ బిల్లు ద్వారా దేశంలో నౌకల నిర్మాణ రంగానికి ప్రోత్సాహం లభించి,విదేశీనౌకలపై ఆధారపడడం తగ్గించడంతోపాటు పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాలతో పాటు భారతీయ యజమాన్యంలోని నౌకలకు లైసెన్సింగ్ అడ్డంకులు తొలగిపోతా యన్నారు. అలాగే డీప్ వాటర్ పోర్ట్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతున్న కాకినాడ నేడు షిప్ బిల్డింగ్ మరియు మారిటైం హబ్‌గామారుతుందన్నారు.దీన్నిదృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కాకినాడలో నౌకలనిర్మాణరంగంఅభివృద్ధి చేసేందుకు పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, కోస్టల్ బిల్లు ద్వారా తీర ప్రాంతంలో సరుకురవాణా మెరుగవ్వడంతోపాటు,నౌకల నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతుందని, తక్షణం కోస్టల్ షిప్పింగ్ బిల్లు-2024 ను ఆమోదించాలని ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

## సమర్ధవంతంగా పదోతరగతి పరీక్షలు

**– జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సారధ్యం, మార్గ నిర్దేశనంతో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎక్కడ కూడా ఎటువంటి చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలకు, మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా అత్యంత సమర్ధ వంతంగా ప్రశాంత వాతా వరణంలో సజావుగా విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి పబ్లిక్ నేటితో ప్రశాంతంగా ముగిసా యని తెలిపారు. ఈ పరీక్షలు ఏ విధమైన సమస్యలు లేకుండా విజయవంతంగా నిర్వహించుటలో జిల్లాస్థాయి పరిశీలకులు మువ్వా రామలింగం ప్రముఖ పాత్ర వహించారన్నారు.

ఆరోగ్య శాఖ విద్యార్థుల సౌకర్యార్థం ప్రాథమిక వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యసేవలు సంపూర్ణంగా అందించారన్నారు. పోలీస్ శాఖ పరీక్ష పత్రాలను భద్రపరుచుట, స్టోరేజ్ పాయింట్ నుంచి పాఠశాలలకు తరలింపు ప్రక్రియలో పూర్తిస్థాయి భద్రత ఏర్పాట్లు గావించారన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పరీక్షలు సక్రమంగా నిర్వహించుటలో విశేషమైన కృషి చేశారన్నారు. ట్రాన్స్కో విభాగం పరీక్ష సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగించి విద్యార్థులకు వెలుతురు, గాలి వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మంచి సేవలు అందించారన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఎక్కడా ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా, ఏ విధమైన మాస్ కాపీయింగ్ జరగ కుండా, ఎక్కడ ఏ ఇన్విజి లేటర్‌ను కూడా రిలీవ్ చేయాల్సిన పరిస్థితి రాకుండా నూటికి నూరుశాతం పరీక్షల నిర్వహణను విజయవంతం చేశామని ఆయన ప్రకటనలో తెలిపారు.